కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి చేసిందేమీ లేదు

మరోసారి ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం

హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్

తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్, ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

బంజారాహిల్స్,ఏప్రిల్ 7: సికింద్రాబాద్ ఎంపీగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసిన కిషన్‌రెడ్డికి మరోసారి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ సమన్వయ సమావేశం ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు, దాసోజు శ్రావణ్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో ప్రధానమైన పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ తరపున గెలిచిన కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా పని చేసినా నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదనే విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, పని చేయని కిషన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారన్నారు. మూడునెలల కిందటే బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్‌ను ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించడం ఆపార్టీ బలహీనతను సూచిస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆరోపించారు. ఎక్కడ చూసినా మంచినీటి కష్టాలు, కరెంట్ కష్టాలు ఉన్నాయని, ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడమే బీఆర్ఎస్ కార్యకర్తలు పనిగా పెట్టుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్‌లో ప్రజలకు 20వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా అందించామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్లులు వస్తున్నాయన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించుకునేందుకు బూత్‌స్థాయి నుంచి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెల్దండ వెంకటేశ్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, నాయకులు విప్లవ్‌కుమార్, ప్రసన్న రామ్మూర్తి, హేమలతయాదవ్, తాండ్ర మేఘన తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ వచ్చింది.. నీటి కరువు తెచ్చింది

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 : ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు లేక ఏడారిగా మారిన తెలంగాణ ప్రాంతం అపర భగీరథుడు కేసీఆర్ నేతృత్వంలో స్వరాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే తిరిగి తెలంగాణ ప్రాంతాన్ని తమ నీచ రాజకీయాలతో ఏడారిగా మారుస్తున్నదని మండిపడ్డారు. ఇప్పుడు వలసలు పట్టే పరిస్థితి నెలకొందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆదివారం కుత్బుల్లాపూర్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి 131 కుత్బుల్లాపూర్ డివిజన్ ముఖ్యకార్యకర్తలు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిశోర్ చారి, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత సగర మహాసభ

(ది.నం.51/1954) H.No.6-1-132/80, పద్మారావు నగర్, సికింద్రాబాద్-61.

ఎన్నికల ప్రకటన - 2024 (ఎన్నికల తేది. 28-04-2024)

1. నామినేషన్ల తేది. 11-04-2024 నుండి 13-04-2024 సా.4.00 నుండి రాత్రి 7.00 గంటల వరకు.
2. నామినేషన్ల దాఖలు చేయుటకు చివరి తేది. 11-04-2024 నుండి 14-04-2024 రాత్రి 7.00 గంటల వరకు.
3. నామినేషన్ల పరిశీలన తేది. 15-04-2024 సాయంత్రం 5.30 గంటల వరకు.
4. నామినేషన్ల ఉపసంహరణ తేది. 17-04-2024 రాత్రి 7.00 గంటల వరకు.
5. అర్హులైన అభ్యర్థుల జాబితా తేది. 18-04-2024న సగర కల్యాణ భవనం, పద్మారావు నగర్, సికింద్రాబాద్‌లో ప్రదర్శించుట.
6. ఎన్నికల తేది. 28-04-2024న ఉదయం. 9.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సగర విద్యానిధి సంఘ భవనం, సుల్తాన్ బజార్, కోటి నందు జరుగును.

గమనిక: పూర్తి వివరముల కొరకు **అఖిల భారత సగర మహాసభ**, పద్మారావు నగర్, ఆఫీసు నందు సంప్రదించగలరు.

ఎన్నికల అధికారి: **అఖిల భారత సగర మహాసభ**
9948046972

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

jobs Apply Now!

★జూబ్లీహిల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. నెలకు జీతం: 20,000/-. మంచి పొడవు, పర్సనాలిటీ, 10వ తరగతి పాసై, అనుభవజ్ఞులైన గార్డులు కావలెను. సెల్: 9346172927, 8919606707. NT-97071

★Wanted Surveyors. It is not Marketing. Male / Female. Cont: 9492668282. NT-327987

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311821-All

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మంచిదైన పత్రికను... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

బంజారాహిల్స్ : 9182777202 | మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | ఉప్పల్, కాప్రా : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | మలక్‌పేట్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

'పీఎంఆర్‌వై' పేరుతో మోసం.. రూ.12.90 లక్షలు స్వాహా

వెంగళరావునగర్, ఏప్రిల్ 7: పీఎంఆర్‌వై పథకం ద్వారా భారీగా రుణాలు ఇప్పిస్తానని నమ్మించి.. రూ.12.90 లక్షలు వసూలు చేసి, మోసానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట న్యూసైన్స్ కాలనీకి చెందిన ఎం.తేజకు ఓ వ్యక్తి ద్వారా వినీత్, విక్కీ గౌడ్ పరిచయమయ్యారు. హైదరాబాద్‌తో సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పీఎంఆర్‌వై పథకం ద్వారా చాలా మందికి రుణాలు ఇప్పించామని, కేంద్ర, రాష్ట్రాల్లో తమకు మంచి పలుకు బడి ఉన్నదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరయ్యే రూ.12 లక్షల పీఎంఆర్‌వై రుణానికి రూ.40 వేల కమీషన్, రూ.18 లక్షల పీఎంఆర్‌వై రుణానికి రూ.50 వేలు కమీషన్ చొప్పున వసూలు చేశారు. బాధితుడు తేజ, తన బంధువులు, స్నేహితులు నుంచి మొత్తం రూ.12.90 లక్షల డబ్బును వినీత్, విక్కీ గౌడ్ వసూలు చేశారు. రెండేళ్లు గడిచినా రుణాలు మంజూరు కాకపోవడంతో వినీత్, విక్కీ గౌడ్‌ను నిలదీశారు. డబ్బు తిరిగి ఇస్తామని చెప్పి కాలం గడిపారు. వసూలు చేసిన డబ్బు తిరిగి ఇవ్వాలని పట్టుబట్టగా.. బాధితులను భయపెట్టి, బెదిరింపులకు గురిచేశారు. తాము మోసపోయామని గ్రహించిన బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై హత్యాయత్నం.. ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 7: పాత కక్షలతో ఓ యువకుడిపై హత్యాయత్నం జరిగింది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. రోడ్ నం. 12లోని శ్రీరాంనగర్‌లో నివాసముంటున్న వంశీ (27) ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన స్నేహితులు బబ్లూ, ప్రశాంత్, నర్సింహతో కలిసి ఖైరతాబాద్‌లో జరిగిన పార్టీకి వెళ్లిన వంశీ.. రాత్రి 11.30 సమయంలో తిరిగి వచ్చారు. ఇదిలా ఉండగా.. వారం రోజుల కిందట నాని అనే యువకుడితో ఎన్‌బీటీనగర్‌లో గొడవ జరిగింది. ఈ విషయమై మాట్లాడుదామంటూ నాని సోదరుడు చింటూ వంశీకి ఫోన్‌కాల్ చేసి పిలిచాడు. దీంతో బంజారాహిల్స్ రోడ్ నం.13కు వచ్చిన వంశీతో నాని, చింటూ, సుమిత్ గొడవకు దిగారు. మాటామాటా పెరగడంతో కోపంతో నాని తనవద్ద ఉన్న కత్తితో వంశీపై దాడి చేశాడు. గాయపడిన వంశీని స్థానికులు ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు నాని, ఇతరులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పద్మారావును గెలిపించుకోవాలి..

తెలంగాణ సమస్యల గురించి పార్లమెంట్‌లో పోరాటం చేసే సత్తా కలిగిన పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉంది. గత కొన్ని రోజులుగా మాపై అనేక రకాలైన ప్రచారాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో, బీజేపీలో చేరుతున్నామంటూ కొంతమంది పనిగట్టుకుని ప్రచారం చేశారు. రాజకీయాల్లో ఇవన్నీ సహజమేనని, మైండ్‌గేమ్‌లో భాగంగా ఇలాంటి పనులు చేస్తుంటారు. వాటిని పట్టించుకోవద్దు. సికింద్రాబాద్ ఎంపీ బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులను చూస్తేనే గెలుపు ఎవరిదనే విషయం తెలిసిపోతున్నది. పద్మారావు వంటి వ్యక్తిని ఎంపీగా ఎన్నుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నారు.

-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

క్యాడర్‌కు అండగా నిలబడతాం..

ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. ఎమ్మెల్యే లేకున్నా తామంతా నిరంతం క్యాడర్‌కు అందుబాటులో ఉంటాం. నిరంతరం ప్రజల్లోనే ఉండటమే నాకు తెలుసు. ఎంపీగా అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ అందిస్తా. కార్యకర్తల బలంతోనే నాయకులు తయారవుతారు. పదవుల్లోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను గాలికి వదిలేసి సొంత ప్రయోజనాలను చూసుకునేవారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కలిసి సుమారు 2 లక్షలకు పైగా మెజార్టీ ఉంది. రానున్న ఎన్నికల్లో సైతం ఇదే విధంగా మెజార్టీ ఖాయం.

-సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

నమ్మిన ప్రజలను, నాయకులను దానం నాగేందర్ అమ్మేస్తాడు..

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఓటేసి గెలిపించిన ప్రజలతో పాటు పార్టీ నాయకులను, కార్యకర్తలను అమ్మేసే టాలెంట్ ఉన్న వ్యక్తి దానం నాగేందర్. గత కొన్నిరోజులుగా మీడియాలో వస్తున్న ప్రచారాలను చూసి నవ్వుకుంటున్నాం. నాతో పాటు ఇతర ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువస్తానంటూ దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలను నమ్మించారు. అలాంటి వ్యక్తి మాటలను నమ్మి మోసపోవద్దు. పదవులు, డబ్బు శాశ్వతం కాదు. కేసీఆర్‌కు ద్రోహం చేసే వాళ్లం కాదు. కార్యకర్తలను,ప్రజలను మోసం చేసిన దానం నాగేందర్‌కు గుణపాఠం చెప్పే అవకాశం వచ్చింది.

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

విస్తృతంగా తనిఖీలు

రూ.12.62 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.12.62 కోట్ల మేర నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. కోటి 73 లక్షల 60వేల 502 రూపాయల విలువజేసే ఇతర వస్తువులు, రూ.19,380 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 141 మందిపై కేసులు నమోదు చేసి, 136 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 280 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరించామన్నారు. 185 మందిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు చెప్పారు. లైసెన్స్ ఉన్న 2409 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.13.13 లక్షల నగదు, రూ.34 వేల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 22.44 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నగదు, ఇతర వస్తువులపై 11 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరించామని, నలుగురిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్థిక లావాదేవీల వల్లే.. హత్య

వివరాలు వెల్లడించిన సీఐ నరేందర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 7: ఆర్థిక లావాదేవీల వల్లే యాదమ్మ(40)ను నిందితుడు శంకరయ్య హత్య చేశాడని ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వివరాలను వెల్లడించారు. పాలమాకుల గ్రామానికి చెందిన యాదమ్మ (40) ఇంట్లో శంకరయ్య కొంతకాలం అద్దెకు ఉన్నాడు. అదే సమయంలో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో అతడు.. ఆమె వద్ద నుంచి లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. మరోసారి మరిన్ని డబ్బులు అప్పుగా తీసుకొని, తిరిగి చెల్లించలేదు. ఆమె నుంచి బంగారు ఆభరణాలు సైతం అతడు తీసుకొని తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య గొడవలు జరిగి.. దూరంగా ఉంటున్నారు. మార్చి 27న బయటకు వెళ్లిన ఆమె.. తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు మార్చి 28న శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ఏప్రిల్ 5న శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ కేసు మిస్టరీని ఛేదించారు. యాదమ్మ ఫోన్ కాల్‌డేటా ఆధారంగా నిందితుడిని గుర్తించారు. సంఘిగూడ గ్రామానికి చెందిన శంకరయ్య అనే వ్యక్తి ఆమెను మార్చి 27న సాయంత్రం పెద్దషాపూర్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి తన ద్విచక్ర వాహనంపై సంఘిగూడలోని తన ఆధీనంలో ఉన్న వ్యవసాయ పొలానికి తీసుకుపోయాడు. అక్కడ ఇద్దరు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అప్పు విషయంలో గొడవ పడ్డారు. కోపంతో అతడు పారతో ఆమె తలపై గట్టిగా కొట్టాడు. అక్కడికక్కడే మృతి చెందింది. కంగుతిన్న శంకరయ్య.. ఆమె శవాన్ని వ్యవసాయ పొలంలో పైపులైన్ కోసం తీసిన గుంతలో పాతిపెట్టాడు. పోలీసుల విచారణలో శంకరయ్య చంపినట్టు తేలడంతో అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని ఆదివారం రాజేంద్ర నగర్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దాడి, చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 7: ఆటో డ్రైవర్‌ను కత్తితో పొడిచి, దోపిడీ చేసిన కేసులో మీర్‌చౌక్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఆదివారం మీర్ చౌక్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగీర్ వివరాలను వెల్లడించారు. చాంద్‌సబ్‌కా అల్వావాకు చెందిన మహ్మద్ దస్తగిరి ఈ నెల 4న ఆటో డ్రైవింగ్ చేస్తూ.. ప్యాసింజర్ కోసం సాలార్‌జంగ్ మ్యూజియం సమీపంలో ఆగాడు. ఇదే సమయంలో మరో ఆటోలో సయ్యద్ అబ్దుల్ హసన్ (32), సయ్యద్ తలేబ్ అలీ(22), సయ్యద్ తాహేర్ అలీ (30) వచ్చి ప్యాసింజర్ కోసం వేచి చూస్తున్న దస్తగిరి వద్దకు ఆగారు. మాటా మాట కలుపుతూ.. సయ్యద్ అబ్దుల్ హసన్ తన వద్ద నున్న కత్తితో తొలుత దస్తగిరిని బెదిరించాడు. ఆ తరువాత ఎడమ తొడపై కత్తితో పొడిచి, సెల్‌ఫోన్‌ను లాక్కున్నాడు. ఆ తర్వాత కుడి తొడపై కూడా కత్తితో పొడిచి, దస్తగిరిని చంపుతామంటూ బెదిరించి, అతడి జేబులో ఉన్న రూ.500 లాక్కొని పారిపోయారు. బాధితుడు మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాయపడిన దస్తగిరిని చికిత్స నిమిత్తం ఉస్మానియా వైద్యశాలకు పంపించారు. బాధితుడు ఇచ్చిన సమాచారంతో నిందితులను గుర్తించి, ఆదివారం ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి కత్తితో పాటు ఆటో, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

కాచిగూడ,ఏప్రిల్ 7: వడదెబ్బతో గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. గుర్తు తెలియని 65 ఏండ్ల వయసున్న ఓ వృద్ధుడు కాచిగూడ బస్ టెర్మినల్ సమీపంలో ఉన్న ఫుట్‌పాత్‌పై వడదెబ్బతో ఆదివారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు.

సెకండ్ ఫ్లోర్ నుంచి పడి..

కాచిగూడ,ఏప్రిల్ 7: ప్రమాదవశాత్తు సెకండ్ ఫ్లోర్ పైనుంచి పడి ఓ చిన్నారి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై పి.రవికుమార్ కథనం ప్రకారం.. నింబోలిఅడ్డాలోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఉంటున్న రతన్‌లాల్ కూతురు చిన్నారి రియాన్షీ (ఏడాదిన్నర) ఆదివారం ఆడుకుంటూ సెకండ్ ఫ్లోర్ నుంచి ప్రమాదవశాత్తు కింద పడింది. దీంతో ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని.. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు.

ఎల్లారెడ్డిగూడలో చైన్ స్నాచింగ్

జవహర్‌నగర్, ఏప్రిల్ 7: పల్సర్ బైక్‌పై వచ్చిన దుండగుడు నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోంచి బంగారు గొలుసు తెంచుకెళ్లాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ నివాసి సాయమ్మ ఆటో స్టాండ్ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా.. బైక్‌పై వచ్చిన దుండగుడు ఆమె మెడలో ఉన్న ఐదు తులాల బంగారు గొలుసు తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోల